# కార్మికులకు అండగా ఈఎస్ఐసీ

తిరుపతి సిటీ, మే 29 : ఈఎ్ సఐసీ కార్మికులకు అండగా ఉంటుందని, ప్రమాదవశాత్తు కార్మికులు మరణించినా వారి కుటుంబ సభ్యులకు పింఛను అందుతుందని ఈఎస్ఐసీ సబ్ రీజనల్ అధికారి రజనీకాంత్ అన్నారు. థర్డ్ ఐ మేనేజ్మెంట్ సంస్థలో అవుట్ సోర్సింగ్ కింద పనిచేస్తూ ప్రమాదంలో మరణించిన కనపర్తి స్వతంత్ర కుమార్ తల్లిదండ్రులకు సోమవారం పింఛను పత్రాలను అందజే శారు. ఆ కుటుంబానికి ఈఎస్ఐ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐసీ అధికారులు రాధాకృష్ణ, మధుకాంత్, త్రాడ్ ఐ మనేజ్మెంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు పింఛను పత్రాలు అందిస్తున్న ఈఎస్ఐసీ అధికారులు